RNI NO : TELTEL/2023/88524
మెదక్ టుడే
MEDAK TODAY తెలుగు దిన పత్రిక...
శనివారం, 10 జనవరి 2026

## జిహెచ్ఎంసి శేరిలింగంపల్లి జోన్ జోనల్ కమిషనర్ ను కలిసిన కాట సుధాశ్రీనివాస గౌడ్



**పటాన్చెరు జనవరి :09 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి** జిహెచ్ఎంసి శేరిలింగంపల్లి జోన్ జోనల్ కమిషనర్ ని సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధాశ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసిమర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ ని శాలువాతో సన్మానించి, 270--బీరంగూడ, 271--అమీన్పూర్ డివిజన్ల పరిధిలోని ప్రజలు




ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. రోడ్ల అభివృద్ధి, డ్రైనేజ్ సమస్యలు, త్రాగునీటి సరఫరా, వర్షపు నీటి నిర్వహణ, చెరువుల అభివృద్ధి వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు.ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని కమిషనర్ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ డివిజన్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మున్నా, శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి టెంపుల్ చైర్మన్ సుధాకర్ యాదవ్, మన్నే రవీందర్, రమేష్ యాదవ్, బిక్షపతి, మహేష్, కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..ద

## చేగుంట గీత హైస్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు






**చేగుంట జనవరి 9 మెదక్ టుడే న్యూస్** చేగుంట గీత హై స్కూల్ ముందస్తు సంబరాలు ఘనంగా జరుపబడినవి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మాట్లాడుతూ సంక్రాంతి తెలుగు సంస్కృతిలో అత్యంత ముఖ్యమైన, ఆనందకరమైన పండుగలలో ఒకటి. ఈ పండుగ ఒక కొత్త మార్పును, కొత్త ఆశలను తీసుకు రావాలని రైతులు పండించిన ధాన్యాన్ని ఇంటికి చేర్చుకుని, సంతోషంతో జరుపుకునే పండుగ ప్రకృతి శక్తులకు, భూమి తల్లికి, పశువులకు కృతజ్ఞతలు తెలియజేసే పండుగ సంప్రదాయాలు, పల్లె జీవనం, కుటుంబ అనుబంధాలను ప్రతిబింబించే మూడు రోజుల భోగి, సంక్రాంతి (మకర సంక్రాంతి), కనుమ అని మూడు రోజులు పండుగ, అందమైన రంగవల్లులు ముగ్గులు గంగిరెద్దుల ఆటలు, పాటలతోసంబరాలు కొత్త బట్టలు విద్యార్థులు ధరించి, ఉపాధ్యాయుల ఆశీస్సులు తీసుకున్నారుఈ కార్యక్రమంలో గీత పాఠశాల ప్రిన్సిపాల్ కల్పనా, డైరెక్టర్లు ప్రసాద్ ప్రసన్న , శరణ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## మార్కెట్ కమిటీ చైర్మన్గా తాడెం వెంగళరావు





**చేగుంట జనవరి 9 మెదక్ టుడే న్యూస్** చేగుంట మండల కేంద్రంలో శుక్రవారం రోజున మార్కెట్ యార్డులో నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది చైర్మన్గా తాడెం వెంగళరావు డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షమ పథకాలను చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని వారు అన్నారు ఈ కార్యక్రమంలో చేగుంట గ్రామ సర్పంచ్ సండ్రుగు స్రవంతి సతీష్ మరియు చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్,కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యులు,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,నూతన సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు వార్డ్ సభ్యులు,మండల యూత్ కాంగ్రెస్ కమిటీ నాయకులు,మండల కాంగ్రెస్ మహిళ నాయకురాలు,గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## అమీన్పూర్ అక్రమ షెడ్లమయం: ట్రాఫిక్ నరకంలో వాహనదారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారులు !












**అమీన్పూర్ జనవరి: 09 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని అమీన్పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని నర్రే గూడెం చౌరస్తా నుండి కిష్టారెడ్డిపేట వరకు వెళ్లే ప్రధాన రహదారి అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మారింది. నిబంధనలకు విరుద్ధంగా, ఎటువంటి అనుమతులు లేకుండా వెలుస్తున్న వ్యాపార సముదాయాలతో ఈ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య జటిలమవుతోంది.

– అక్రమ వసూళ్లు – దళారుల రాజ్యం

– కొందరు దళారులు ప్రభుత్వ మరియు వివాదాస్పద భూములను ఆక్రమించి, ఒక్కో షెడ్డుకు రూ. 10 వేల నుండి 20 వేల వరకు అద్దె వసూలు చేస్తూ లక్షల రూపాయలు గడిస్తున్నారు. ఎటువంటి (నాలా) కన్వర్షన్ ఫీజు చెల్లించకుండా, అమీన్పూర్ జిహెచ్ఎంసి నుండి అనుమతులు తీసుకోకుండా ఈ అక్రమ వ్యాపారాలు సాగుతున్నాయి. దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి పడుతోంది.– ప్రధాన సమస్యలు ఇవే:

–ట్రాఫిక్ అంతరాయం: రోడ్డును ఆక్రమించి షెడ్లు వేయడంతో నిత్యం వాహనదారులు ట్రాఫిక్ జామ్లో చిక్కుకుంటున్నారు.

–వివక్ష: సామాన్యుడు చిన్న గుడిసె వేసుకుంటే కూల్చివేసే అధికారులు, ఇంత పెద్ద ఎత్తున షెడ్లు వేసి వ్యాపారం చేస్తున్న బడా బాబులను ఎందుకు వదిలేస్తున్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.–కోర్టు కేసుల ఉల్లంఘన: గతంలో ఐలాపూర్ గ్రామ కోర్టు కేసుల్లో ఉన్న స్థలాల్లో కూల్చివేతలు జరిపినప్పటికీ, మళ్లీ అదే స్థలాల్లో అక్రమ షెడ్లు వెలవడం గమనార్హం.

–అధికారుల మౌనం వెనుక మతలబు ఏంటి?

–గతంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో తహశీల్దార్కు వినతిపత్రం అందజేసినా పరిస్థితిలో మార్పు రాలేదు. రెవెన్యూ, జిహెచ్ఎంసి అధికారులు మరియు పోలీస్ శాఖలు ఒకరిపై ఒకరు నెపం నెట్టుకుంటూ కాలయాపన చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఫిర్యాదులు అందినప్పటికీ చర్యలు తీసుకోకపోవడంలో అంతర్యమేమిటని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

–ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, సమన్వయంతో అక్రమ నిర్మాణాలను తొలగించి, ఈ (ఓఆర్ఆర్) కనెక్టివిటీ రోడ్డును ట్రాఫిక్ రహిత రహదారిగా మార్చాలని వాహనదారులు మరియు స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## పేదింటి ఆడబిడ్డలకు వరం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు

**- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**194 మంది లబ్ధిదారులకు ఒక కోటి 94 లక్షల రూపాయల విలువైన చెక్కుల పంపిణీ**





**పటాన్చెరు జనవరి: 09 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు వరంగా మారాయని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గం పరిధిలోని అమీన్పూర్, రామచంద్రపురం, గుమ్మడిదల, జిన్నారం, పటాన్చెరు రెవెన్యూ మండలాల పరిధిలోని 194 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా మంజూరైన ఒక కోటి 94 లక్షల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే జిఎంఆర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి దళారుల ప్రమేయం లేకుండా సంక్షమ పథకాలు అందజేస్తున్నామని తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గంలో అవినీతి, అక్రమాలకు తావు లేకుండా సుపరిపాలన లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. పేదింటి ఆడపిల్లల తల్లిదండ్రులకు కళ్యాణ లక్ష్మి కొండంత ఆసరగా నిలుస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, సీనియర్ నాయకులు రాజు, వెంకటేష్,ఇమ్రాన్, ఆయా మండలాల తహశీల్దార్లు, పాల్గొన్నారు.

## శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డిని కలిసిన ఆర్సీపురం ఏసీపీ శ్రీనివాస్ కుమార్

**?పటాన్చెరు, జనవరి 09: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి ని శుక్రవారం సాయంత్రం రామచంద్రాపురం (ఆర్సీపురం) ఏసీపీ శ్రీనివాస్ కుమార్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. పటాన్చెరులోని ఎమ్మెల్యే నివాసంలో జరిగిన ఈ భేటీలో ఏసీపీ ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.?ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ప్రస్తుత పరిస్థితులు మరియు శాంతిభద్రతల అంశాలపై వారు కొద్దిసేపు చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీతో పాటు: మాజీ జడ్పిటిసి సుధాకర్ రెడ్డి,
?పటాన్చెరు సీఐ వినాయక్ రెడ్డి,?ట్రాఫిక్ సీఐ లాలు నాయక్,మరియు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



